10] (×) : Either an ambulance or a car take patients to the hospital.
(✓) : Either an ambulance or a car *takes* patients to the hospital.

11] (×) : Neither David nor Daniel have done this
(✓) : Neither David nor Daniel *has* done this.

12] (×) : Neither a car nor an ambulance were provided for him.
(✓) : Neither a car nor an ambulance *was* provided for him.

13] (×) : Neither Joseph nor Mary were shivering with fever.
(✓) : Neither Joseph nor Mary *was* shivering with fever.

14] (✗) : Neither George nor William are going.
(✓) : Neither George nor William *is* going.

15] (✗) : Neither my mother nor my wife have finished the work.
(✓) : Neither my mother nor my wife *has* finished the work.

EXERCISE - 8 : *Correct the following sentences if necessory :*

1] Either she or I is at fault.
2] Either the architect or the builders was to blame.
3] Neither the master nor his servents is guilty.
4] Either she or I am mistaken.
5] Neither she or her sisters has come.
6] Neither he or his father are in the house.
7] Either she or her brother has done this work.
8] Neither Joseph nor his friends has taken my pen.
9] Either she or her sisters are going to the market.
10] Neither David nor his sister has drawn the picture.

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY'నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికొండి ! Marks : [ ]

Example No. : 21

You should take legal advise: (✗)
You should take legal *advice.* (✓)

సరిదిద్దిన దోషము : పైన ఇచ్చిన వాక్యములో verb-noun నకు సంబంధించిన దోషము గలదు. advise అనేది verb. ఇచట అనగా ఈ వాక్యములో verb (క్రియ)ను ఉపయోగించుట తగదు. దీనికి

బదులుగా "*advice*" అను noun (నామ వాచకము)ను మాత్రమే ఉప యోగించవలసి ఉంటుంది. కనుక.... "advise (సలహానిచ్చు, సలహా చెప్పు)" అను verb ఉన్న స్థానములో- "advice (సలహా)" అను Nounను ఉపయోగించుట జరిగినది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? verb-noun.

వివరణ : పై వాక్యములో ఉపయోగించబడిన మాటలు advise, adviceలు దాదాపు ఒకే రకముగా ఉన్నాయి. ఉచ్చారణ (pronounciation)లోను (ఎడ్వైజ్, ఎడ్వైస్); Spelling (అక్షరముల అమరిక)లోను (advise, advice) ఈ రెండు పదములు దాదాపు ఒకే విధముగా ఉన్నాయి గనుక.... తికమకపడే అవకాశము వున్నది. "Advise (ఎడ్వైజ్ = సలహానిచ్చు, సలహా చెప్పు)" అనే పదము verb (క్రియ) అవుతుంది. advice "(ఎడ్వైస్=సలహా)" అనే పదము Noun (నామ వాచకము) అవుతుంది. కనుక.... ఈ రెంటిలో ఏ పదమును verbగా ఉపయోగించాలో, ఏ పదమును Nounగా ఉపయోగించాలో గ్రహించవలెను. ఇచ్చిన వాక్యములో legal advise/legal advice లలో, ఏది సరిపోతుంది ? legal (న్యాయ) advise (సలహా చెప్పు) legal (న్యాయ) advice సలహా ! దీనిని బట్టి.... "legal advice (న్యాయ-సలహా)" అనేది సరిపోతుందని గ్రహించవచ్చును.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : My advise to you is to try again.
(✓) : My *advice* to you is to try again.

2] (×) : What do you advice me to do ?
(✓) : What do you *advise* me to do ?

3] (×) : You won't get good health unless you follow my advise.
(✓) : You won't get good health unless you follow my *advice*.

4] (×) : I advice you to keep quiet.
(✓) : I *advise* you to keep quiet.

5] (×) : Who is the best person to advice me on this question ?
(✓) : Who is the best person to *advise* me on this question ?

6] (×) : My father advice her to be careful.
(✓) : My father *advise* her to be careful.

7] (×) : She want my advise.
(✓) : She want my *advice*.

8] (×) : I gave her a piece of advise on this.
(✓) I gave her a piece of *advice* on this.

9] (×) : I advice you not to go there.
(✓) : I *advise* you not to go there.

10] (×) : My sincere advise to you is try again.
(✓) : My sincere *advice* to you is try again.

Example No. : 22

The hunger makes us weak. (×)
Hunger makes us weak. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు Articlesనకు సంబంధించిన దోషము గలదు. ఈ వాక్యములో Subjectగా నున్న "The hunger" అనే phraseలో- "hunger" అనగా.... ఆకలి ! ఇది Abstract Noun (గుణ నామ వాచకము) ! దీని ముందున్న "The" అను Definite article ను తొలగించిన.... వాక్యము దోష రహిత మగును.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Articles (zero).

వివరణ : ఈ వాక్యములో Articlesనకు సంబంధించిన దోషమున్నది. సాధారణముగా Abstract noun (గుణ నామవాచకము) ముందు- articleను ఉపయోగించరాదు. Adjectiveని లేదా Abstract nounను- Collective noun (సమూహ నామ వాచకము)గా మార్చుటకు "The" అను articleను ఉపయోగిస్తారు.

As an Abstract noun (గుణ నామ వాచకముగా)	*As a Collective noun* (సమూహ నామ వాచకముగా)
Poor=బీదయైన, దరిద్ర	*The* poor=బీదవారు, దరిద్రులు
rich=ధనిక, భాగ్యవంతమైన	*The* rich=ధనికులు, భాగ్యవంతులు
blind=గ్రుడ్డియైన, అంధ	*The* blind=గ్రుడ్డివారు, అంధులు
dumb=మూగ, మాట్లాడలేని	*The* dumb=మూగవారు, మాట్లాడలేనివారు
honesty=నిజాయతీ	*The* honesty=నిజాయతీ గలవారు
beauty=అందము	*The* beauty=అందమైనవారు
sleep=నిద్ర	*The* sleep=నిద్రపోతున్నవారు
truth=నిజము	*The* truth=నిజాయతీపరులు

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The honesty is the best policy.
(✓) : Honesty is the best policy.

2] (×) : The Justice is a noble quality.
(✓) : Justice is a noble quality.

3] (×) : The beauty is a nine-day's wonder.
(✓) : Beauty is a nine-day's wonder.

4] (×) : The poverty teaches us a lot.
(✓) : Poverty teaches us a lot.

5] (×) : The honesty pays in the long run.
(√) : Honesty pays in the long run.

Example No. : 23

She is suffering from fever for seven days. (×)
She *has been suffering* from fever for seven days. (√)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు verb (క్రియ) యొక్క tense (కాలము) నందు దోషము గలదు. "is suffering" అనే verb (క్రియ) present continuous tenseలో నున్నది. దీనిని present perfect continuous tense లోనికి అనగా "*has been suffering*"గా మార్చిన- పై వాక్యములో దోషము సరిదిద్దినట్లౌ తుంది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది? verb-tense.

వివరణ : ఉదాహరణగా ఇచ్చిన వాక్యమునందు verb (క్రియ) యొక్క tense (కాలము) నందు దోషము గలదు. ఈ వాక్యము "period of time (కాల వ్యవధి)"ను గురించి తెలుపుతున్నది. అనగా.... "for seven days" అను phrase కాల వ్యవధి (period of time)ని తెలుపుతున్నది. వాక్యములో period of time (కాల వ్యవధి)ని గాని, point of time (నిర్దిష్ట కాలము)ని గాని తెలుపు తున్నప్పుడు verb (క్రియ) యొక్క tense (కాలము)- present perfect continuousలో ఉండాలి. అంతేగాని.... present Continuous tenseలో ఉండరాదు.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : She is working since last night.
(√) : She *has been working* since last night.

2] (×) : The guests are washing their hands for three minutes.

(✓) : The guests *have been washing* their hands for three minutes.

3] (×) : My wife is wearing a new saree since 8 A.M.

(✓) : My wife *has been wearing* a new saree since 8 A.M.

4] (×) : She is washing clothes since 8 A.M.

(✓) : She *has been washing* clothes since 8 A M.

5] (×) : It is raining heavily since down.

(✓) : It *has been raining* heavily since down.

EXERCISE - 9 : *Correct the following sentences if necessory :*

1] They are waiting for half an hour.
2] I am living here for the last month.
3] We are discussing this matter for many days.
4] I have been reading in this school for two years.
5] I have been waiting for you all morning.
6] My mother is sleeping for six hours now.
7] I am working in the teaching profession since 1988.
8] We are waiting for the bus since Seven O' clock.
9] She has been wearing glasses for seven years.
10] I have been fasting for the last three days.

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికోండి.! Marks : [ ]

Example No. : 24

My brother go to Vijayawada every Saturday. (×)

My brother *goes* to Vijayawada every Saturday. (✓)

సరిదిద్దిన దోషము : పై వాక్యము నందు verb (క్రియ) కు సంబంధించిన దోషము గలదు. "go" అను క్రియా పదమును వాక్యము లోని Subjectని బట్టి.... ఇచట "goes"గా మార్చిన- వాక్యములో దోషము తొలగిపోతుంది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? verb - Subject.

వివరణ : పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు- verb (క్రియ)- Subject (కర్త)కు సంబంధించిన దోషము గలదు. Subject- IIIrd person, Singular numberలో ఉన్నపుడు- present Indifinite tense లో నున్న verb నకు "s" అను అక్షరము గాని, "es" అను 'suffix (అంత్య ప్రత్యయము)' గాని లేదా "ies" అను Suffix గాని చేరుతుంది.

మఱువకూడని విషయము : "*Subject*" అనగా కర్త *IIIrd person, Singular number*లో ఉన్నప్పుడు- *Present Indifinite tense*లో నున్న వాక్యము నందలి *verb*నకు '*s*'గాని, '*es*'గాని, '*ies*'గాని చేరుతుంది.

"IIIrd person" అంటే ఏమిటి ? తమను (Ist person : I, we) గుఱించి గాని; ఎదుటి వారిని (IInd person : you) గుఱించి. గాని గాక.... ఎక్కడో లేదా ప్రక్కనే ఉన్నవారిని గుఱించి తెలుపు వదియే.... IIIrd person అవుతుంది.

Examples : "He, She, It, They" అను pronouns (సర్వ నామములు) మరియు అన్ని nouns (నామ వాచకములు).

గమనిక : "He, She, it" అను pronouns (సర్వ నామములు) Singular number (ఏకవచనము) లోను, "They" అను సర్వ నామము plural number (బహు వచనము)లోను ఉన్నవి.

Ist person (ఉత్తమ పురుష)	*IInd person* (మధ్యమ పురుష)	*IIIrd person* (ప్రథమ పురుష)
I see (నేను చూస్తాను)	You see (నీవు చూస్తావు)	He sees (అతడు చూస్తాడు)
We see (మేము చూస్తాము)		She sees (ఆమె చూస్తుంది)
		It sees (అది చూచును)
		John sees (జాన్ చూచును)

IIIrd person, Singular number లో ఉన్న *Subject* నకు తగిన లేదా సరిపడు *Verbs* కొన్ని :

1] takes (తీసికొను)	2] carries (మోయు)
3] goes (వెళ్ళు)	4] contains (కలిగియుండు)
5] wins (గెలుచు)	6] tells (చెప్పు)
7] abolishes (ఎత్తివేయు)	8] appears (కనిపించు)
9] belongs (చెందు)	10] cleans (శుద్ధిచేయు)
11] connects (చేర్చు)	12] contests (పోటీపడు)
13] describes (వర్ణించు)	14] comes (వచ్చు)
15] writes (వ్రాయు)	16] smells (వాసన పీల్చు)
17] speaks (మాట్లాడు, ప్రసంగించు)	18] seperates (విభజించు)
19] rises (ఉదయించు)	20] sets (అస్తమించు)

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The annual examinations begins tomorrow.
(✓) : The annual examinations *begin* tomorrow.

2] (×) : My brother speak French very fluently.
(✓) : My brother *speaks* French very fluently.

3] (×) : My sister write with her left hand.
(✓) : My sister *writes* with her left hand.

4] (×) : We celebrates the Republic Day on 26 January.
(✓) : We *celebrate* the Republic Day on 26 January.

5] (×) : The sun rise in the east.
(✓) : The sun *rises* in the east.

6] (×) : My daughter generally go to school by bus.
(✓) : My daughter generally *goes* to school by bus.

7] (×) : Mary always come on time.
(✓) : Mary always *comes* on time.

8] (×) : The earth move round the sun.
(✓) : The earth *moves* round the sun.

9] (×) : I goes for a walk every morning.
(✓) : I *go* for a walk every morning.

10] (×) : I drinks hot coffee every morning.
(✓) : I *drink* hot coffee every morning.

EXERCISE - 10 : *Correct the following sentences if necessory :*

1] Stephen teach us psychology.
2] Margarett go to church every Sunday.
3] The boys plays cricket every evening.
4] Robinson plays tennis very well.
5] I writes to my brother once a week.
6] He generally sleep in the open.

7] She read the newspaper everyday.

8] He understand the problem.

9] He get new magagines from the library every week.

10] Charity cover maltitude of sins.

WORK SHEET : అభ్యాసము-10లోని వాక్యములను- అపసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY'నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 25

Godse was hung for Mahatma Gandhi's murder. (×)

Godse was *hanged* for Mahatma Gandhi's murder. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు verbనకు సంబంధించిన దోషము గలదు. "hanged" అను పదము "ఉరితీయుట" అను శిక్షను తెలుపుటకు ఉపయోగించుదురు. "hung" అను పదము ఇచట ఉపయోగించబడినది. కనుక.... ఈ వాక్యములో "ఉరితీయుట" అను భావమును తెచ్చుటకు "hung" అను పదమునకు బదులు- "hanged" అను పదమును ఉపయోగించి, వాక్యములో నున్న దోషమును సరిదిద్దడమైనది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? verb-wrong word.

వివరణ : పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు verb (క్రియ)నకు సంబంధించిన దోషము గలదు. ఈ వాక్యము "గాంధీ గారిని-గాడ్సే చంపినందుకు ఉరిశిక్ష విధించబడినది" అను భావము వచ్చేలా నిర్మించబడినది. ఈ భావమును తెలుపుటకు- "hanged" అను పదమును ఉపయోగించవలసి ఉంటుంది. కాని.... ఈ వాక్యములో "hanged" అను పదమునకు బదులు "hung" అను పదము ఉపయోగించబడినది. ప్రాణము లేని వస్తువులను వ్రేలాడదీసినపుడు మాత్రమే "hung" అను పదమును

ఉపయోగించాలి. కాని.... ఇచట "hung" అను పదము ఉపయోగించి నందున- వాక్యము దోషపూరితమైనది. దీనిని "hanged" అను పదమును ఉపయోగించి, సరిచేయదమైనది.

Present tense (వర్తమాన కాలము)	Past tense (భూత కాలము)	Past participle (భూతార్థక అంశము)	Present participle (శత్రర్థకము)
1] Hang (అప్రకమక్రియగా) వ్రేలాడు,వ్రేలాడదీయు	hung వ్రేలాడెను	hung వ్రేలాడి	hanging వ్రేలాడుచూ
2] Hang (క్రమక్రియగా) ఉరితీయు,వ్రేలాడదీయు	hanged ఉరితీసెను	hanged ఉరితీసి	hanging ఉరితీయుచూ

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The picture was hanged on the wall.
(✓) : The picture was *hung* on the wall.

2] (×) : The murderer was caught and hung.
(✓) : The murderer was caught and *hanged*.

3] (×) : My sister hanged the clothes up to dry.
(✓) : My sister *hung* the clothes up to dry.

4] (×) : The policeman hanged his hat up.
(✓) : The policeman *hung* his hat up.

5] (×) : After shutting himself in the room he hung himself.
(✓) : After shutting himself in the room he *hanged* himself.

6] (×) : I hanged my shirt on that hook.
(✓) : I *hung* my shirt on that hook

7] (×) : My mother hanged her clothes over the fence.
(✓) : My mother *hung* her clothes over the fence.

8] (×) : The culprit was hung (నేరస్థుడు ఉరితీయబడెను).
(✓) : The culprit was *hanged.*

9] (×) : He hanged the umbrella on that bolt.
(✓) : He *hung* the umbrella on that bolt.

10] (×) : He was found guilty and hung.
(✓) : He was found guilty and *hanged.*

Example No. : 26

The Gandhi park in Kanpur was besides the river. (×)
The Gandhi park in Kanpur was *beside* the river. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు preposition (విభక్త్యర్థ పదము) నకు సంబంధించిన దోషము గలదు. "నది ప్రక్కనే కాన్పూరులోని గాంధి పార్కు గలదు" అని అర్థము నివ్వవలసిన ఈ వాక్యము- "besides" అను పదమును ఉపయోగించుట వలన.... అలాంటి అర్థము వచ్చుట లేదు. కారణము "besides" అనగా "దీనికి తోడుగా, అదనముగా" అని అర్థము! కనుక.... "besides" అను పదమునకు బదులుగా "ప్రక్కనే, దగ్గఱలో, సమీపమున" అను అర్థము నిచ్చు- "beside" అను పదము ఉపయోగించబడినది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Preposition-adverb (beside, besides).

వివరణ **(Explanation)** : "Beside, Besides" అను రెండు పదముల అర్థములు :-

Beside = ప్రక్కన, సమీపమున, దగ్గఱనే : ఇది preposition.
Besides = అంతేగాకుండా, దీనికి తోడుగా, దీనితోబాటు : ఇది adverb.

ఉదాహరణ : వాక్యములో preposition నకు సంబంధించిన దోషము గలదు. వాక్యములలో ఉపయోగించబడిన "beside, besides" అను రెండు పదములు చూచుటకు ఒకే రకముగా నున్ననూ.... భావములో ఎంతో తేడా కనిపిస్తుంది. "beside" అను prepositionను "by the side of=ప్రక్కనే" అను అర్థములో ఉపయోగిస్తారు. "besides" అను adverbను "in addition to, other than=దీనితోబాటు, అంతేగాకుండా, దీనికి తోడు" అను అర్థములో ఉపయోగిస్తారు.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The building was besides the river.
(√) : The building was *beside* the river.

2] (×) : She plays Tennis beside Cricket, Golf and Carroms.
(√) : She plays Tennis *besides* Cricket, Golf and Carroms.

3] (×) : My sister-in-law stood besides me.
(√) : My sister-in-law stood *beside* me.

4] (×) : The man was standing besides her.
(√) : The man was standing *beside* her.

5] (×) : Beside Psychology, we have to study philosophy and Biology.
(√) : *Besides* psychology, we have to study philosophy and Biology.

6] (×) : We have two more houses beside this.
(√) We have two more houses *besides* this.

7] (×) : Beside stealing all my money, they took my scooter.

(✓) : *Besides* stealing all my money, they took my scooter.

8] (×) : Beside stealing my clothes, the servent damaged my car.

(✓) : *Besides* stealing my clothes, the servent damaged my car.

9] (×) : Beside his suit, he was wearing a rain-coat.

(✓) : *Besides* his suit, he was wearing a rain-coat.

10] (×) : Beside being punished, I was fined.

(✓) : *Besides* being punished, I was fined.

EXERCISE – 11 : *Correct the following sentences if necessory !*

1] The house stood besides the hill.

2] The child is sitting besides the fire.

3] She came and sat besides me.

4] There were three others present at the Mrs. Lucy. meeting besides.

5] Besides men, there were present many children.

6] A girl from china sits besides me in class.

7] Beside food, we need air and rest.

8] Let's talk about something beside politics.

9] Beside her relatives she invited her friends also.

10] Why don't you sit besides me?

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 27

By this time next week I shall take my university degree (x)

By this time next week I shall *have taken* my university degree. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యములో tense (కాలము)నకు సంబంధించిన దోషము గలదు. "shall take (తీసికొంటాను)" అను క్రియ Future Indefinite tenseలో నున్నది. దీనిని వాక్యములోని సందర్భమును బట్టి "shall have taken (తీసికొని వుండును)"గా మార్చబడినది. "shall have taken" అను క్రియ Future perfect tenseలో ఉన్నది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? **Verb-tense.**

వివరణ : పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు verb (క్రియ) యొక్క tense (కాలము)నకు సంబంధించిన దోషము గలదు. ఈ వాక్యము- భవిష్యత్‌లో ఒక నిర్దిష్ట సమయమునకు ముందే ఒక పని "పూర్తి అయినద"ని తెలుపుచున్నది. ఇలాంటి సందర్భములో Future Indefinite tense నకు బదులుగా.... Future perfect tense ను ఉపయోగించాలి.

Future perfect tense అనగా నేమి? దిగువ ఉదాహరణ లోని భావమును- జాగ్రత్తగా గమనించిన.... "I shall have taken (నేను తీసికొని వుంటాను)". ఈ వాక్యములో verb ఏది ? "shall have taken (తీసికొని వుండును)" ఇది దేనిని తెలుపుతున్నది ? "తీసికొనుట" అను పని రానున్న కాలములో ముగించబడుతున్నట్లు తెలియజేస్తుంది.

ఈ విధముగా- ఒక పని రానున్న కాలములో ముగించనున్నట్లు తెలియజేయు క్రియ యొక్క స్వరూపమును "Future perfect tense" అని పిలువవచ్చును. ఈ దిగువ వాక్యమును కూడా గమనించండి :

"By this time next month I shall have finished writing a novel (వచ్చే నెలలో ఈ పాటికి నేను నవలను వ్రాయుట పూర్తి చేస్తాను)". ఈ వాక్యము నందు "భవిష్యత్తులో ఫలాన సమయమునకు అనుకొన్న పని పూర్తి అవుతుంది" అని తెలియుచున్నది. అనగా భవిష్యత్‌లో ఒకానొక time నకు పని పూర్తి అవుతుంది అనగా.... perfect అవుతుంది. అని చెప్పు సందర్భములో Future perfect tenseను ఉపయోగిస్తారు. అంతేగాని.... Future Indefinite tenseను ఉపయోగించరు.

Future perfect tense లో నున్న మరికొన్ని వాక్యములు:

1] We shall not have done (మేము చేసి యుండము).

2] My father will have bought (మా తండ్రి కొనియుందురు).

3] I shall have written (నేను వ్రాసి యుంటాను).

4] Will he have said (అతడు చెప్పి యుండునా)?

5] Will she not have taken (ఆమె తీసికొని యుండదా)?

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : In 1998 she will reach the goal.
(✓) : In 1998 she *will have reached* the goal.

2] (×) : She will reach home before the sun set.
(✓) : She *will have reached* home before the sun set.

3] (×) : We shall leave this place by the time he comes.
(✓) : We *shall have left* this place by the time he comes.

4] (×) : She will reach home before the storm comes.
(✓) : She *will have reached* home before the storm comes.

5] (×) : Mary will go to Calcutta before Moses arrives.

(✓) : Mary *will have gone* to Calcutta before Moses arrives.

EXERCISE No. - 12 : *Correct the following sentences if necessory !*

1] I shall type all the letters by 3 O' clock.
2] The plane will have landed by the time you reach the airport.
3] The train will leave by the time you reach the station.
4] The bus will have left by that time.
5] The fire will destroy all the huts by then.
6] By the time Margaret comes, the water will boil away.
7] I shall have read the novel by to-morrow.
8] I shall do my work before she comes.
9] In three years' time, he will take his Ph.D.
10] She will have left the theatre by 9 O' clock.

WORK SHEET : అభ్యాసము-12 నందలి వాక్యములను-అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను-ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 28

The Man was granted a week leave. (×)

The Man was granted a *week's* leave. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు Nounనకు సంబంధించిన దోషము గలదు. దోషము case (విభక్తి)ను ఉపయోగించుటలో ఏర్పడినది. కాలమును తెలుపుతున్న పదము 'week'ను "week's"గా మార్చిన.... వాక్యములో దోషము లేకుండా పోతుంది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Noun-case.

వివరణ (Explanation) : Possessive caseను సాధారణముగా జీవించి యున్న ప్రాణులకు ఉపయోగిస్తారు Noun (నామవాచకము)నకు "యొక్క" అను అర్థము నిచ్చు "S" అను అక్షరమును చేర్చి, possessive caseను ఏర్పఱచెదరు. ఉదాహరణకు దిగువ వాక్యములను చూడండి !

The farmer's crops failed this year also (రైతుల పంటలు).
Children's lives are full of happiness (పిల్లల జీవితములు లేదా ప్రాణములు).
David's car is in the A1 garage (డేవిడ్ యొక్క కార్).
The dog's tail was cut (కుక్క యొక్క తోక).
అయితే possessive case (షష్ఠీ విభక్తి)ని నిర్జీవులు అనగా వస్తువులు మొదలగు వాని విషయములో ఉపయోగించరు. వివరములకు దిగువ tableను చూడండి !

Correct form (సరైన రూపము)	*Incorrect form* (సరికాని రూపము)
The leg of the chair	chair's leg
The price of the book	book's price
The roof of the building	building's roof
The pages of the book	book's pages
The electrification of the theatre.	Theatre's electrification.

కేవలము ప్రాణమున్న జీవుల విషయములోనే గాకుండా possessive case (షష్ఠీ విభక్తి)ని : 1] Time (కాలము), 2] Value (విలువ), 3] weight (బరువు), 4] Spece (ఆకాశము, శూన్యము, ఖాళీ)లకు చెందు Nouns విషయములో కూడా ఉపయోగించవచ్చును.

దిగువ ఉదాహరణలను పరిశీలించండి :

1] A pound's weight (పౌండ్ భారము).

2] A minute's glance (క్షణకాలపు వెలుగు లేదా శోభ).

3] Five day's Journey (ఐదురోజుల ప్రయాణము).

4] a foot's length (అడుగు పొడవు).

5] a hair's breadth (వెంట్రుక వాసి).

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The name of Mr. Nelson dog was Bobby.
(✓) : The name of *Mr. Nelson's dog* was Bobby.

2] (×) : The husband of my sister is coming to dinner to-day.
(✓) : *My sister's husband* is coming to dinner to-day.

3] (×) : Have you seen my brother Car ?
(✓) : Have you seen *my brother's Car ?*

4] (×) : My mother is going to the grocer shop.
(✓) : My mother is going to the *grocer's shop.*

5] (×) : This chair's leg is broken.
(✓) : *The leg of this Chair* is broken.

EXERCISE - 13 : *Correct the following sentences if necessory :*

1] We raised funds for the temple's renovetion.

2] My class-teacher went on a month leave.

3] I always keep her at arm length.

4] We heard the children shouts in the distance.

5] The wife of my friend is talking to me.

6] The building's roof is partly damaged.

7] This is the girl's bedroom (ఇది బాలికల పరుండు గది).

8] They are Alexander's books (అవి అలెగ్జాండర్ పుస్తకములు).

9] He is reading yesterday's newspaper (అతడు నిన్నటి వార్తాపత్రికను చదువుతున్నాడు).

10] My house is a stone's throw from here (మా ఇల్లు ఇచట నుండి రాయి విసరగల దూరములో వున్నది).

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 29

We are going to U.S.S.R. for further studies. (✗)

We are going to *the* U.S.S.R. for further studies (✓)

సరిదిద్దిన దోషము : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు Articlesనకు సంబంధించిన దోషము గలదు. **"U.S.S.R."** అను విడి అక్షరములు గల దేశముల పేర్ల ముందు **"the"** అను **Definite article**ను తప్పనిసరిగా ఉపయోగించవలెను.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Articles (The).

వివరణ **(Explanation) :** పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు "The" అను Definite article నకు సంబంధించిన దోషము గలదు. బహువచనములో నున్న దేశముల పేర్ల ముందు, సంక్షిప్త అక్షరములలో (abbreviations) తెలుపబడిన దేశముల పేర్లముందు తప్పనిసరిగా "The" అను Definite articleను ఉపయోగించవలెను. ఉదాహరణకు ఈ దిగువ దేశముల పేర్లను పరిశీలించండి.

1] U.S.S.R. : ఇది సంక్షిప్తము చేయబడిన ఒక దేశము పేరు! దీనిని విస్తరించిన "Union of Soviet Socialist Republics (యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్)"! ఇది అనేక చిన్న చిన్న రాజ్యముల కూటమి! ఇందు సుమారు 14 రిపబ్లిక్స్ గలవు కనుక.... ఇలాంటి పలు రాజ్యముల కూటమి బహువచనములో వుండుట వలన దీని ముందు తప్పనిసరిగా "The" అను Definite articleను ఉపయోగించవలెను.

2] U.S.A. : "United States of America (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా)"! ఇది పలు రాష్ట్రముల (రాజ్యముల) కూటమి! ఇందులో మొత్తము 50 రాష్ట్రములు గలవు. కనుక.... దీని ముందు కూడా "The" అను definite articleను ఉంచవలెను.

3] U.A.E. : "United Arab Emirates (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)"! ఇందు పర్షియన్ గల్ఫ్ ప్రాంతములోని 7 రాజ్యములు కలసి వున్నవి. కనుక.... దీని ముందు కూడా "The" అను Definite articleను ఉపయోగించాలి.

4] Netherlands (నెదర్లాండ్స్) : ఇది బహువచనములో నున్న దేశపు పేరు! కావున.... దీని ముందు కూడా "The" అను articleను ఉపయోగించాలి.

దేశముల పేర్లు : Burma, Canada, India, Pakistan, Nepal, Japan, Kenya, Denmark, Egypt, Peru, Uganda మొదలగు దేశముల పేర్లముందు "The" అను Definite articleని ఉపయోగింపరాదు.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : Ottawa is the capital city of the Canada.
(✓) : Ottawa is the capital city of Canada.

2] (×) : He is going to U.S.S.R. next week.
(√) : He is going to *the* U.S.S.R. next week.

3] (×) : The Nepal is rich in forest wealth and quartz deposits.
(√) : Nepal is rich in forest wealth and quartz deposits.

4] (×) : The Zambia became independent on 24th October 1964.
(√) : Zambia became independent on 24th October 1964.

5] (×) : United Arab Emirates consist of seven sheik-doms in the persian Gulf.
(√) : The United Arab Emirates consist of sheik-doms in the persian Gulf.

EXERCISE - 14 : *Correct the following sentences if necessory !*

1] Netherlands is located in Europe.
2] The Jamaica is situated in the Caribbean Sea.
3] Stockholm is the capital city of the sweden.
4] This watch is made in the India.
5] The Tonga became a British-protected state in 1900.
6] Who is the richest man in United States of America ?
7] The Angola is famous for its gemstones.
8] The Argentina is abandoning its 106-year old capital Buenos Aires.
9] China launched its first earth satellite in April, 1970.
10] The Luxembourg is a small state lying in between Germany, Belgium and France.

WORK SHEET : పై అధ్యాయములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY'నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 30

He was addicted with drink. (×)

He was addicted *to* drink. (✓)

సరిదిద్దిన దోషము : పై ఉదాహరణ యందు **preposition** (విభక్త్యర్థ పదము) నకు సంబంధించిన దోషము గలదు. ఇచట అనగా.... ఈ సందర్భములో **"with"** అను పదమును ఉపయోగించరాదు. **"to"** అను పదమును మాత్రమే ఉపయోగించవలెను.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? **Preposition.**

వివరణ **(Explanation)** : పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు **preposition** (విభక్త్యర్థ పదము)నకు సంబంధించిన దోషము గలదు. ఆంగ్ల భాష నందు చాల **Nouns** (నామ వాచకములు)· **Adjectives** (విశేషణములు), **verbs** (క్రియలు) మరియు **Participles** (**ed** మరియు **ing**లతో కూడిన **verbs**) 'ప్రత్యేకమైన లేదా తగిన **prepositions' appropriate prepositions**తో వస్తాయి. అనగా.... ఒక పదముతో ఒక ప్రత్యేకమైన **preposition** మాత్రమే వస్తుంది, కొన్నిసార్లు ఒక పదముతో రెండు లేదా అంతకన్నా ఎక్కువ **prepositions** రావచ్చును.

ఉదా॥ : **I am *ashamed for* your conduct.**

I am *ashamed of* your conduct.

ఇలాంటి appropriate prepositions ఉపయోగించునపుడు చాల జాగ్రత్తగా ఉండవలెను. స్వంత ఆలోచనతో వేతే prepositions ఉపయోగించరాదు.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The chinese are generally addicted with opium smoking.

(✓) : The chinese are generally *addicted to* opium smoking.

2] (×) : David has been absent to classes for two days.

(✓) : David has been *absent from* classes for two days.

3] (×) : He deals with woollen garments.

(✓) : He *deals in* woollen garments

4] (×) : This book is dedicated for my grand-father.

(✓) : This book is *dedicated to* my grand-father.

5] (×) : I am hopeful to winning a prize.

(✓) : I am *hopeful of* winning a prize.

6] (×) : Sivarasan was charged for the murder of Rajiv Gandhi.

(✓) : Sivarasan was *charged with* the murder of Rajiv Gandhi.

7] (×) : He handed it by to the Police.

(✓) : He *handed* it *over* to the Police.

8] (×) : Some one is Knocking on the door.

(✓) : Some one is *Knocking at* the door.

9] (×) : I am proud about you.
(✓) : I am *proud of* you.

10] (×) : She retired in service at the age of fifty-eight.
(✓) : She *retired from* service at the age of fifty-eight.

EXERCISE No. - 15 : *Correct the following sentences if necessory !*

1] The year 1877 is memorable of a severe famine.
2] Three prisoners escaped from the jail.
3] He belongs to scheduled caste.
4] We should avoid contact to evil persons.
5] He fired on the bird, but missed it.
6] The president presided over the function.
7] Water is indispensable for organic life.
8] You must abide with the terms of the contract.
9] Don't you believe in my honesty?
10] Children are fond of sweets.

WORK SHEET : పై అభ్యాసము లోని వాక్యములను-అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను-ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు 1 మార్క్ చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 31

The two sisters loved one another. (×)
The two sisters loved *each other.* (✓)

సరిదిద్దిన దోషము : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు pronoun (సర్వనామము) నకు సంబంధించిన దోషము గలదు. వాక్యములో "One another" అను మాటను ఉపయోగించి నందువలన

దోషము ఏర్పడినది. ఈ దోషమును తొలగించుటకు- 'one another' వున్నచోట- "each other" అను మాటను ఉపయోగించవలెను.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Pronoun.

వివరణ (Explanation) : ఈ వాక్యము నందు Pronoun (సర్వనామము)నకు సంబంధించిన దోషము గలదు. each other, one another అను రెండు మాటల భావము ఒక్కటే ! అయితే.... ఉపయోగించుటలో తేడా గలదు. "Each other" అను మాటను ఇద్దరి గురించి చెప్పునపుడు ఉపయోగించవలెను. "One another" అను మాటను- ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువమంది విషయములో ఉపయోగించవలెను.

మరువరాని విషయములు (Points to Remember) :

1] Each other : రెండు లేదా ఇద్దరి విషయములో ఈ మాటను ఉపయోగించాలి.

2] One another : మూడు లేదా అంతకన్నా ఎక్కువ ఉన్న వాటి విషయములో ఈ మాటను ఉపయోగించవలెను.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The couple seemed to love one another very much.

(✓) : The couple seemed to love *each other* very much.

2] (×) : The two cousins hated one another from their childhood.

(✓) : The two cousins hated *each other* from their childhood.

3] (×) : Politicians often blame each other

(✓) Politicians often blame *one another*.

4] (×) : The two neighbours quarrelled with one another.

(✓) : The two neighbours quarrelled with *each other.*

5] (×) : The boxers hit one another.

(✓) : The boxers hit *each other.*

EXERCISE – 16 : *Correct the following sentences if necessory :*

1] Students should respect each other.
2] Our class students never quarrel with one another.
3] Moses and Mary love each other dearly.
4] The four room-mates don't like each other.
5] The twins loved one another.

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు- 1 మార్కు చొప్పున వేసికోండి. Marks : [ ]

Example No. : 32

Alexander is Junior than my brother. (×)

Alexander is *Junior to* my brother. (✓)

సరిదిద్దిన దోషము : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు conjunction (కలిపెడి పదము)నకు సంబంధించిన దోషము గలదు. వాస్తవమునకు దోషము conjunction నకు సంబంధించినదే అయిననూ.... Adjective (విశేషణము) ప్రధానపాత్ర వహిస్తుంది. Degrees of Comparisionలో Comparative degreeకి సంబంధించిన ఉదాహరణ ఇది ! Comparative degreeని పోలిక చెప్పుచున్నపుడు ఉపయోగిస్తారు. ఈ క్రింది ఉదాహరణను పరిశీలించండి :

Example : "Simla is cooler than Bangalore (బెంగుళూర్ కన్నా.... సిమ్లా నగరము చల్లగా వుంటుంది)"

వివరణ : ఈ వాక్యములో "Cooler" అనేది Adjective. ఇది Comparision (పోలిక) చెప్పుటకు thanతో కలిపి ఉపయోగించ బడినది. అనగా.... "Than" అను పదమును పోలిక చెప్పుటకు అనగా పోల్చుటకు ఉపయోగిస్తారు. అనగా.... Comparative degreeలో పోలిక చెప్పుటకు అనగా.... పోల్చుటకు "Than" అనే Conjunctionని ఉపయోగించుట పరిపాటి ! కాని.... ఇచట "To" అను Conjunctionని ఉపయోగించుటయే సరియైన పద్ధతి ! కారణము తరువాత తెలుసు కుందాము !

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Conjunction (than-to).

వివరణ : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు conjunctionనకు సంబంధించిన దోషము గలదు. సాధారణముగా Comparative degreeలో పోలిక చెప్పుటకు అనగా పోల్చుటకు "than" అను Conjunctionను ఉపయోగిస్తారు. ఉదా॥ : She is wiser *than* all the other girls of her class.

కాని Latin Adjectives వున్న వాక్యము లందు "than" అను పదమునకు బదులు "to" అను పదమును ఉపయోగించవలెను.

Latin Adjectives ఏవనగా అవి : 1] Junior (జూనియర్), 2] Senior (సీనియర్), 3] inferior (ఇన్‌ఫీరియర్), 4] superior (సుపీరియర్), 5] anterior (యాంటీరియర్), 6] posterior (పోస్టీరియర్), 7] prior (ప్రయ్యర్), 8] prefer (ప్రిఫర్).

మఱువరాని విషయము : Latin Adjectives వున్న Comparative sentences నందు "Than" అను పదమును ఉపయోగించరాదు. దాని స్థానములో "to" అను మాటను ఉపయోగించ వలెను.

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : She is senior than me by six years.
(✓) : She is *senior to* me by six years.

2] (×) : She feels that she is superior than all.
(✓) : She feels that she is *superior to* all.

3] (×) : Margaret was junior than him in service.
(✓) : Margaret was *junior to* him in service.

4] (×) : This cloth is inferior than that.
(✓) : This cloth is *inferior to* that.

5] (×) : The quality of my watch is superior than that of yours.
(✓) : The quality of my watch is *superior to* that of yours.

EXERCISE - 17 : *Correct the following sentences if necessory :*

1] My shirt is more beautiful to yours.
2] Your calculator is superior than me.
3] I am senior than you by three years.
4] She is junior than you by seven years.
5] Moses is inferior than Alexander in intelligence.

WORK SHEET : పై అభ్యాసములోని వాక్యములను- అవసరమైనచో.... సరిచేసి, చిత్తు పుస్తకములో వ్రాసికొని, జవాబులను- ఈ పుస్తకము చివర ఇచ్చిన 'KEY' నందు సరిచూచుకొని, వాక్యమునకు- 1 మార్కు చొప్పున వేసికోండి ! Marks : [ ]

Example No. : 33

The secretary and correspondent were present. (×)
The secretary and *the* correspondent were present. (✓)

సరిదిద్దిన దోషము : ఈ వాక్యము నందు articlesనకు సంబంధించిన దోషము గలదు. "The secretary and correspondent" అను Subject నందు "correspondent" అను పదమునకు ముందు కూడా "The" అను articleను వుంచాలి.

దోషము ఏ భాగమునకు చెందుతుంది? Articles.

వివరణ : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు Articles నకు సంబంధించిన దోషము గలదు. ఒకే Nounను లేదా వ్యక్తిని రెండు Adjectives (విశేషణములు) refer చేస్తున్నపుడు- మొదటి adjective నకు ముందే "The" అను Definite articleను ఉపయోగించాలి. అలాగాక.... రెండు Adjectivesనకు ముందు రెండు 'The'లు వుంచిన- ఒక వ్యక్తినిగాక.... ఇద్దరు వ్యక్తులను తెలుపును. అపుడు Subject (కర్త) plural numberగా మారుతుంది. Verbను కూడా plural number లోనికి మార్చాలి.

మఱువరాని విషయము : ఒకే వ్యక్తిని రెండు Adjectives (విశేషణములు) refer చేస్తున్నపుడు- అందు మొదటి Adjective నకు ముందు మాత్రమే- "The" అను Definite articleను వుంచాలి. అలా గాక.... రెంటిముందు కూడా 'The'ని వుంచితే...., అపుడు ఇద్దరు వ్యక్తులను గుఱించి చెప్పుచున్నట్లగును.

Example No. : 34

Seeing her aunt, she made a cup of tea for her. (x)

Having seen **her aunt, she made a cup of tea for her. (✓)**

సరిదిద్దిన దోషము : ఇది Synthesisనకు సంబంధించిన దోషము గలదు. పై వాక్యములోని సందర్భమును బట్టి "Seeing" అను పదమును ఉపయోగించరాదు. దాని స్థానములో "Having seen" అను మాటను వుంచవలెను.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Synthesis.

వివరణ (Explanation): ఈ ఉదాహరణలో ఇచ్చిన రెండు భాగములు past tenseలో ఉన్నాయి. అందులో.... "She made a cup of tea for her" అనేది పూర్తి అర్థముగల వాక్యము ! కాని.... "Seeing her aunt" వాక్యము కాదు ఎందుకనగా.... దీనిలో verb లేదు. దీనిలో "Seeing" అనేది ఒక Participle రూపము ! దీనిని వాక్యముగా మార్చిన.... "She sha her aunt" అవుతుంది. "She saw her aunt." "She made a cup of tea for her." ఈ రెండు వాక్యములను కలిపిన "Having seen her aunt, she made a cup of tea for her" అవుతుంది. ఇది మొత్తము ఒక వాక్యము ! ఇందులో- "Having seen her aunt" అనే భాగము perfect participle phrase.

"She saw her aunt." "She made a cup of tea for her." ఈ రెండు వాక్యములలో ముందు జరిగిన (earlier past action) పని ఏది ? "She sha her aunt." తరువాత జరిగిన పని ఏది ? "She made a cup of tea for her." కనుక.... ముందు జరిగిన పనిని participle phraseగా మార్చాలి.

1] వెంటవెంటనే జరిగిన రెండు past actionsను కలిపి, ఒక simple sentenceగా మార్చునపుడు- present participleను ఉపయోగించాలి.

2] అలాగాక.... రెండు past actions ఒక దాని తరువాత ఒకటి మధ్యలో కొంత విరామముతో జరిగిన.... perfect participleను ఉపయోగించాలి. "She saw her aunt" "She made a cup of tea for her." "Having seen her aunt, she made a cup of tea for her."

వివరణ : ఆమె తన aunt (అత్త, పిన్ని)ని చూచిన తరువాత 'tea' తయారుచేసే ముందు- గిన్నె కడుగుట, పొయ్యి వెలిగించుట, నీరు తీసికొని, పోడివేసి, మరగించుట మొదలగు పలుచర్యలను చేస్తుంది.

"She switched off the light." "She went to bed."
"Switching of the light, she went to bed."

Example No. : 35

The stranger stays this evening here. (×)
The stranger stays *here* this evening. (✓)

సరిదిద్దిన దోషము : పై ఉదాహరణలో- Adverb నకు సంబంధించిన దోషము గలదు. ఇచట here స్థానము మార్చబడినది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Adverbs.

వివరణ : **(Explanation)** : పై వాక్యమునందు Adverb నకు సంబంధించిన దోషము గలదు. ఇచట తగిన స్థానములో Adverbsను ఉపయోగించలేదు. ఈ వాక్యములో "here (ఇచట)" అను పదము- place (స్థలము) ను; "This evening (ఈ సాయంత్రము)" అను phrase- రెంటిని, కాలము (time) ను తెలుపుచున్నవి. ఆంగ్ల సంప్రదాయము ప్రకారము- స్థలమును, కాలమును తెలుపు పదములు వున్నపుడు స్థలమును తెలియజేయు క్రియావిశేషణ పదము (ల)ను ముందు అనగా.... verb నకు అతి దగ్గఱలోను, కాలము (time) ను సూచించు క్రియా విశేషణ పదము (లను) ఆ తరువాతను ఉపయోగించవలెను. కనుక....ఈ వాక్యమునందు ముందుగా "here" అను క్రియా విశేషణమును, తరువాత "this evening" అను క్రియా విశేషణ పదముల (Adverbial phrase) ను ఉపయోగించవలెను.

కొన్ని మాదిరి వాక్యములు:

1] (×) : **They will be tomorrow here.**
(✓) : **They will be *here* tomorrow.**

2] (×) : Please you go at once there.
(✓) : Please you go *there* at once.

3] (×) : Come as early as possible here.
(✓) : Come *here* as early as possible.

4] (×) : My friend visited three years ago Calcutta.
(✓) : My friend visited *Calcutta* three years ago.

5] (×) : Aeroplanes reach quickly Japan.
(✓) : Aeroplanes reach *Japan* quickly.

Example No. : 36

My sister was dressed in pink colour. (×)
My sister was dressed in pink. (✓)

సరిదిద్దిన దోషము : ఉదాహరణ యందు ఇచ్చిన వాక్యము నందు- అనవసరపు, అదనపు వివరణ ఉన్నది. "Colour (రంగు)" అనే పదమును అవసరము లేకున్ననూ..... ఉపయోగించబడి నందున- ఆ పదమును తొలగించి, వాక్యములోని దోషమును సవరించడమైనది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది ? Adjective (unnecessory words).

వివరణ (Explanation) : పై ఉదాహరణలో ఇచ్చిన వాక్యమునందు- అనవసరపు, అదనపు నిచ్చట వివరణ జరిగినది. ఇందు "colour (రంగు, వర్ణము)" అను పదము అవసరము లేకున్ననూ ఉపయోగించబడినది. "Pink (గులాబిరంగు)" అను Adjective (విశేషణము) రంగును తెలియజేయును గావున....మరల రంగును తెలియజేయు వుద్దేశ్యముతో "pink" అను పదము తరువాత "Colour" అను పదమును ఉపయోగించరాదు. రంగును తెలియజేయు పదముల తరువాత "colour" అను పదమును ఎట్టి పరిస్థితులలోను ఉపయోగించకూడదు.

రంగును తెలియజేయు కొన్ని పదములు : 1] Blue (నీలము), 2] Black (నలుపు), 3] Green (ఆకుపచ్చ, హరిత వర్ణము), 4] Orange (నారింజ వర్ణము), 5] Red (ఎఱుపు), 6] Rose (గులాబిరంగు), 7] White (తెలుపు), 8] Yellow (పసుపు వర్ణము).

కొన్ని మాదిరి వాక్యములు :

1] (×) : The baby dressed in green colour.
(✓) : The baby dressed in green.

2] (×) : My suitcase is in yellow colour.
(✓) : My suitcase is in yellow.

3] (×) : The Army was dressed in green colour.
(✓) : The Army was dressed in green.

4] (×) : The school children dressed in white colour.
(✓) : The school children dressed in white.

5] (×) : He painted the car blue colour.
(✓) : He painted the care blue.

Example No. : 37

She is waiting for the bus since 8 O' clock. (×)
She *has been waiting* for the bus since 8 O' clock. (✓)

సరిదిద్దిన దోషము : పై ఉదాహరణతో ఇచ్చిన వాక్యము నందు verb (క్రియ) యొక్క Tense (కాలము) నకు సంబంధించిన దోషము గలదు. ఈ వాక్యములోని verb అయిన 'is waiting' ను- "has been waiting"గా మార్చి, వాక్యములోని దోషమును సరిదిద్దడ మైనది.

దోషము ఏ భాగమునకు చెందుతుంది? Verb (tense).

వివరణ (**Explanation**) : ఉదాహరణలో ఇచ్చిన వాక్యము నందు verb యొక్క tense (కాలము) నకు సంబంధించిన దోషము గలదు. ఈ వాక్యములోని verb (క్రియ)- present continuous లో వున్నది. ఇలా వుండుట తప్పు! ఎందుకనగా.... ఒక పని past (గత ములో) ప్రారంభమై, ప్రస్తుతము కూడా జరుగుచున్నపుడు 'present perfect continuous tense' ను మాత్రమే వాడాలి. అంతేగాని.... present continuous tense ను ఉపయోగించరాదు. ఈ వాక్యములో పేర్కొన్నవని short period (కొద్దికాలము) నకు సంబంధించినది.

కొన్ని మాదిరి వాక్యములు :

